# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

## వార్త
బుధవారం 20, మే 2026 16 పేజీలు




తేళ్ళు కుట్టిన దొంగలల్లె నానా అగచాట్లు

“బెల్ట్ మద్యం” ఎక్కడిదో తేల్చలేకపోతున్నారెందుకో

తమకు సంబంధంలేదంటున్న లైసెన్స్ హోల్డర్లు

బాటిళ్ళు స్కాన్ చేస్తే బండారం బయటపడదా

మరెందుకు చేతులు ముడుచుకున్నారు

వేల లీటర్ల అక్రమ మద్యం విక్రయాలు

అధిక ధరలతో పేదల ఉసురు తీస్తున్నారు

అధికారిక అడ్డాల్లో సాధారణ బ్రాండ్స్ మటుమాయం

దొడ్డిదారిన సరుకంతా తరలింపు

గాడి తప్పిన ఎక్సయిజ్ వ్యవస్థ

# వివిపీల పేరుతో.. విచ్చలవిడి దందా

చట్ట విరుద్ధ అమ్మకాలపై ఆబ్కారీ నిశ్శబ్దం

అశ్వారావుపేట/ప్రభాతవార్త

తేలు కుట్టిన దొంగలనే సామెత మనమెరిగిన పాతదే. దమ్మపేట అశ్వారావుపేట మండలాల ఆబ్కారీ శాఖకు ఇప్పుడిదే వర్తిస్తుంది. అడుగడుగునా ఈ రెండు ప్రాంతాల్లో వేలాది బెల్ట్‌షాపులు సాగిస్తున్న విలయతాండవం పేదల జీవితాలను హరించివేస్తున్నాయి. క్వార్టర్ బాటిల్కి గరిష్ఠంగా రూ.40 నుంచి రూ.60 దాకా ఎంఆర్‌పికి మించి పీకేస్తున్నారు. అడిగే దిక్కు లేదు. అంతా నియంత పాలన. హైద్రాబాద్ లోని ఓ కీలక రాజకీయ కేంద్రం పేరు చెబుతూ ఇలాటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొందరు.., అధికారులను బెదిరిస్తున్నట్లు

2వ పేజీలో...






# రసిక రాజు.!

న్యాయం కోసం వెళ్లిన వివాహితను గర్భవతిని చేసిన సీఐ

భర్తపై ఫిర్యాదుకు వచ్చిన మహిళను లోబర్చుకున్న సీసీఎస్ సీఐ రాజు నాయక్

పెళ్లి పేరుతో గర్భవతిని చేసి, బలవంతంగా అబార్షన్ చేయించిన వైనం

బాధితురాలి ఫిర్యాదుతో సీఐపై కేసు నమోదు, ముందస్తు బెయిల్

విచారణలో ఆరోపణలు నిజమేనని తేలడంతో డీజీపీ ఆఫీస్‌కు అటాచ్



2వ పేజీలో...

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

కాపాడాల్సిన రక్షక భటుడే.. కామంతో కాటు వేసాడు. కంచే చేను మేసిన చందంగా.. న్యాయం కోసం అని తన దగ్గరకు వచ్చిన మహిళను లోపరుచుకుని గర్భవతించేసాడు. భర్తతో బలవంతంగా విడాకులు ఇప్పించి అన్ని విధాలుగా మహిళను వాడుకుని చివరకు మొహం చాటు వేయడం తో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించడంతో విషయం










# కిష్టాపురం హత్య కేసులో పురోగతి

**ట్రయాంగిల్ అక్రమ ప్రేమ కథలో**

**బలైన మహిళ**

**పోలీసుల విచారణలో వెల్లడైన వైనం**

**పోలీసుల అదుపులో వివాహిత**

**హత్య కేసు నిందితుడు?**

మధిర మే 19 ప్రభాతవార్త

గత వారం మండల పరిధిలోని కిస్టాపురం వెంచర్ లో హత్యకు గురైన వివాహిత గోపిశెట్టి కల్పన (26) కేసులో పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో పలు అంశాలు వెలుగు చూసినట్లు తెలిసింది. మృతురాలు ఎన్టీఆర్ జిల్లా మేడూరు గ్రామానికి చెంది ఐదేళ్ల క్రితం మైలవరం మండలం గొర్రగూడెం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్య భర్తల మధ్య నెలకొన్న వైవాహిక అనుమానపు వివాదాల నేపథ్యంలో రెండేళ్ల క్రితం కొడుకును తనతో ఉంచుకున్న భర్త నాగరాజు మృతురాలికి దూరంగా ఉంటున్నాడు. కొంతకాలంగా మృతురాలు జీవన భృతి కోసం మధిర పట్టణంలోని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నది. ఈమెకు కోలాటం ఇతర సాంస్కృతిక నృత్యాలలో ప్రావీణ్యము ఉండడంతో తరచుగా కోలాట బృందాలతో కలిసి ప్రదర్శనలు ఇస్తూ ఉండేది. ఈ క్రమంలో కల్లూరు మండలం కు చెందిన భాస్కర్ రావు అనే బ్యాండ్ మేళం సభ్యునితో సాన్నిహిత్యాన్ని పెంచుకుంది. అతనితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్న క్రమంలో గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ చెన్నారావు( 30) అనే కార్ డ్రైవర్ తో పరిచయం ఏర్పడుతుంది. మధిరలో తాను పనిచేసే ప్రదేశానికి వెళ్లేందుకు తరచుగా చెన్నారావు సహాయాన్ని కోరేది. ఇతనితో కూడా సన్నిహితంగా మెలుగుతూ అక్రమ సంబంధాన్ని కొనసాగించింది. ఈ విషయం భాస్కరరావుకు తెలియడం భాస్కరరావుతో మృతురాలు సంబంధాన్ని కొనసాగించడం నచ్చని చెన్నారావు మృతురాలు కల్పన భర్త నాగరాజు కు భాస్కర్ రావు తో సంబంధాన్నికొనసాగిస్తుందంటూ సమాచారం అందించి వారి మధ్య ఉన్న బంధాన్ని తొలగించేందుకు ప్రయత్నించాడు. తన భార్య వ్యవహార శైలి నచ్చని నాగరాజు ఆమెకు దూరంగా ఉంటున్న క్రమంలో భాస్కర్ రావు తో సంబంధాన్ని కొనసాగిస్తున్న విషయం తెలుసుకున్న నాగరాజు ఈ విషయాన్ని పట్టించుకోకుండా వదిలేయడం జరిగింది. కేవలం మృతురాలు కల్పన తనకు మాత్రమే సొంతం కావాలని కోరుకున్న చెన్నారావు భాస్కరరావు ను బెదిరించడంతో తనకు కల్పనతో ఉన్న సంబంధం నేపథ్యంలో ఆమె వద్ద ఉన్న ఫోటోలు ఇతర వాట్సాప్ మెసేజ్ లు తొలగించాలని భాస్కరరావు నాగరాజుకు మృతురాలు కల్పనను కోరాడు. ఈ క్రమంలో గత శుక్రవారం మృతురాలు ఇంటి నుండి మధిరకు వచ్చే క్రమంలో ఆమెను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్న చెన్నారావు కృష్ణాపురం వెంచర్ సమీపంలోని మామిడి తోటలోకి తీసుకువెళ్లాడు. ఆ ప్రాంతానికి భాస్కరరావును కూడా రమ్మని కబురు చేయడంతో భాస్కరరావు కూడా కృష్ణాపురంకు వస్తానని చెప్పడం జరిగింది. కాగా కృష్టపురం వెంచర్కు చేరుకున్న మృతురాలు కళ్యాణి చెన్నారావుల మధ్య వివాదం చెలరేగింది. మృతురాలు తను భాస్కరరావు తో కూడా సంబంధం కొనసాగిస్తానని నీవు కూడా నాకు కావాలని తన వాదనను వినిపించడంతో కళ్యాణిని తనకు మాత్రమే సొంతం చేసుకోవాలన్న ఆలోచనతో ఉన్న నిందితుడు చెన్నారావు మృతురాలి ముఖంపై బలంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలో పడిపోవడం తో భయాందోళనకు గురైన చెన్నారావు మృతురాలి మెడకు ఉన్న చున్నీ బలంగా లాగి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. కాగా ముందస్తు సమాచారంతో కిష్టాపురానికి చేరుకున్న భాస్కరరావు కళ్యాణికి నిందితుడు చెన్నారావుకు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో వెనుతిరిగి వెళ్ళిపోయాడు. కళ్యాణిని హత్య చేసిన అనంతరం నిందితుడు నాగరాజు తన సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి నేరుగా హైదరాబాద్ కు వెళ్లి తల దాచుకున్నాడు. కాగా సంఘటన వెలుగు చూడడం మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని సిఐ డి. మధు నేతృత్వంలో నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ను ఏర్పాటుచేసి దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితుడు ఉపయోగించిన ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మంగళవారం అతనిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో మృతురాలు కళ్యాణి ప్రేమించి పెళ్లి చేసుకుని వక్ర మార్గాన్ని ఎంచుకొని తన వైవాహిక జీవితంను నాశనం చేసుకోవడంతో పాటు తర్వాత నేరపిన అక్రమ సంబంధాలు చివరకు ఆమె ప్రాణాలను బలి తీసుకునేందుకు కారణమైందని పోలీసుల విచారణలో వెల్లడైందనేది గమనార్హం. భార్యతో పాటు ఇరువురు పిల్లలు కలిగిన నిందితుడు చెన్నారావు అక్రమ సంబంధం మోజులో క్షణికావేశంలో కళ్యాణిని హత్య చేసి కటకటాల పాలు కావడం కొస మెరుపు. పోలీసుల అదుపులో ఉన్న చెన్నారావును బుధవారం అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరు పరిచే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత నిందితులపై కేసు నమోదు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

అక్రమ పశువుల రవాణాపై దుమ్ముగూడెం పోలీసులు ఉక్కు పాదం మోపారు దుమ్ముగూడెం మండల పరిధిలోని కాటాయిగూడెం గ్రామ శివారులో సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు చేపడుతుండగా టాటా ఏసీ వాహనంపై అక్రమంగా ఐదు పశువులను తరలిస్తున్న వారిని పట్టుకున్నారు పట్టుకున్న వాహనాన్ని పశువులను స్వాధీనపరచుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కి తరలించారు సారపాక కు చెందిన ఎండి ఫరూక్ ఖురేషి ఎండి ఫియాజ్ లతోపాటు అశ్వాపురం మండలం రామచంద్రపురం కి చెందిన టాటా ఏసీ డ్రైవర్ ఎండి బాబుల్ పై పోలీసులు కేసు నమోదు చేశారు అక్రమ పశువుల రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపడతామని సిఐ వెంకటప్పయ్య ఈ సందర్భంగా హెచ్చరించారు

# అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న - టేకులపల్లి పోలీసులు

టేకులపల్లి మే 19 ప్రభాతవార్త:



అక్రమ పశువు రవాణాను అడ్డుకున్న టేకులపల్లి పోలీసులు ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆళ్లపల్లి సరిహద్దు గ్రామాలలో పశువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి కళేబరాలను తరలించి అధిక ధరలకు అమ్ముటకు మూడు గిత్తలు మూడు పేయలను పండితాపురం సంతకు సుజాత నగరం మండలం ఉప్పరిగుడం గ్రామానికి చెందిన భూక్య ఈర్య వ్యక్తి హోలియా తండా గ్రామానికి చెందిన కొర్ర రామ కు చెందిన బొలెరో వాహనం టీజీ 28 టి 4189 లో తరలిస్తుండగా ఉదయం 7 గంటలకు టేకులపల్లి మండలం తలకలపూడి ఎక్స్ రోడ్డు వద్ద వాహనా అతనికి గెలిచేస్తుండగా పోలీసులు పట్టుకొని గోవులను పాల్వంచ గోషారులకు తరలించి వారిద్దరిపై కేసు నమోదు చేశారని తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో పుచ్చలపల్లి సుందరయ్య విరోచిత పోరాటం.

ఏన్కూరు,మే 19, ప్రభాతవార్త



:ప్రజా సమస్యల పరిష్కారంలో ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య విరోచిత పోరాటం చేశారని సీపీఎం పార్టీ మండ ల కార్యదర్శి దొ ం త బో ంయి న నా గే శ్వ ర రా వు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని సీపీఎం పార్టీ కార్యాలయం నందు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభ నిర్వహించారు.తొలుత మండల కార్యదర్శి పుచ్చలపల్లి సుంద రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దొంతబోయి న నాగేశ్వరరావు మాట్లా డుతూ..భూమి..భుక్తి..పేద ప్రజల విముక్తి కోసం ఆ రోజుల్లో పుచ్చలపల్లి పోరాట త్యాగం చేశారని..పేద ప్రజల ప క్షాన నిలబడి కూలి రేట్లు పెంచారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో సుందరయ్య పోరాట పటిమ ఎనలేనిదని ఆయన త్యాగాలు ఎప్పటికీ వృధా కావని ఆయన అన్నారు.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చనిపోయి 41 సంవ త్సరాలు అవుతున్నప్పటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.పుచ్చలపల్లి సుందర య్య దక్షి ణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ ములో ప్రధాన పాత్ర పోషించారని ఆయన కొనియాడారు.ఈనాడు కమ్యూనిస్టుల పని అయిపోయిందని కమ్యూ నిస్టులు ఇక లేరని మాట్లాడుతున్న వారికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.కమ్యూనిస్టు ఉద్యమ ము కార్మికుల కోసం కర్షకుల కోసం వ్యవసాయ కార్మికుల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతుందని గెలుపు ఓట ములు వస్తుంటాయి పోతుంటాయని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుందరయ్య జమీందారీ వ్యతిరేక పోరాటాన్ని.. తెలంగాణ సాయు ధ పోరాటం నిర్మించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పెంచిన పోరాటయోధుడని ఆయన కొనియాడారు.ఈ కా ర్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బానోతు బాలాజీ,సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాగల తిరుమలరావు,మం డలకమిటీ సభ్యులు ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్,గుడ్ల వెంకటేశ్వరరావు, బానోతు లక్ష్మ్మ, బుచ్చాల వెంకటేశ్వ రరావు,తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయండి

**ఖిమా తండాలో మా రాజ్యంఖి**

**స్ఫూర్తితోభారీగా తరలి రండి**

**జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ**

**నాయక్**

**కామేపల్లి లో మహా ధర్నా వాల్**

**పోస్టర్లు, ప్రచార**

**కరపత్రాలు విడుదల**

కామేపల్లి, మే 19 ప్రభాతవార్త :



లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్ ) వ్యవస్థాపకులు బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'చలో హైదరాబాద్ మహా ధర్నాఖిను గిరిజన సమాజం అంతా ఏకమై జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్ పిలుపునిచ్చారు.మంగళవారం కామేపల్లి మండల కేంద్రంలో మహధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లు, ప్రచార కరపత్రాలను ఆయన విడుదల చేసి ప్రచారం నిర్వహించారు. అనంతరం మంగ్యాజీ నాయక్ మాట్లాడుతూ.. ముప్పై ఏళ్లుగా గిరిజన సమస్యలపై ఎల్ హెచ్పీఎస్ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. గిరిజనుల చిరకాల స్వప్నమైన"మా తండాలో మా రాజ్యం" లక్ష్యాన్ని సాధించడం తో పాటు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయించిన ఘనత ఈ సంస్థదేనన్నారు.దాని స్ఫూర్తితోనే వందలాది మంది గిరిజన బిడ్డలు రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు.చేవెళ్ల డిక్లరే షన్ హామీలను అమలు చేయాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గిరి జనులకు ఇచ్చిన "చేవెళ్ల డిక్లరేషన్" లోని 12 హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తండాల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి యువత, మేధావులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు లకావత్ వినువికాస్, లకావత్ రాందాస్, భూక్యా నాగేంద్రబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు చర్యలు

**ఏ సి పి. ఎస్ సారంగపాణి**

వైరా టౌన్ మే 19 (ప్రభాతవార్త)

జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు. ఎసిపి ఎస్ సారంగపాణి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ రహదారిపై పర్యటించి ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగితే తక్షణమే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎక్కడ ప్రమాదం జరిగిన జాతీయ రహదారిపై అత్యవసర ఫోన్ నెంబర్లు సీసీ కెమెరాలు వంటివి ఏర్పాటు చేసి ఉన్నాయని




వాహనదారులు ప్రయాణికులు తక్షణమే స్పందించాలని పేర్కొన్నారు. కల్లూరు మండలం లింగాల ఎగ్జిట్ నుండి వైరా మండలం సోమవారం ఎగ్జిట్ పాయింట్ వరకు ఆయన పర్యటించి ప్రత్యేక సిబ్బంది, ప్ర య ాణి కు ల కు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట సిఐ వె ం క ట ప్ర సా ద్ , ఎస్సై రామారావు, జాతీయ రహదారి అధికారులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి యలమంచి ఆశయాలకు కృషి చేద్దాం

**– సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి, యలమంచి సీతారామయ్య 19వ వర్ధంతి సభలు దుమ్ముగూడెం మండలం లక్ష్మీ ్మ నగరం గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు లక్ష్మీ ్మనగరంలో కామ్రేడ్ యలమంచి సీతారామయ్య స్తూపాల వద్ద కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి యలమంచి సీతారామయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ నేటి తరానికి పుచ్చలపల్లి సుందరయ్య తన భూమిని పేద ప్రజలకు పంచి వ్యవసాయ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని పెద్ద ఎత్తున భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమ పోరాటం చేసిన విప్లవకారుడు సుందరయ్యఅని గుర్తు చేశారు అదే బాటలో కామ్రేడ్ యలమంచి సీతారామయ్య కూలిపోరాటంలో భద్రాచలం నియోజకవర్గం లో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికుల తరఫున పోరాటం చేసినటువంటి నాయకుడు సీతారామయ్యఅని ఇటువంటి నాయకుల స్ఫూర్తితో నేటితరం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు సుందరయ్య స్వతంత్ర ఉద్యమంలో తెలంగాణ సాయుధ పోరాటంలో పెద్ద ఎత్తున బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా నైజామ్ నవాబు పరిపాలనకు వ్యతిరేకంగా దున్నేవాడిదే భూమి అని పోరాటం చేసిన విప్లవ నేత సుందరయ్య ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసన సభ్యుడిగా పనిచేసే కాలంలో సైకిల్ మీద అసెంబ్లీకి వెళ్లేవాడని ఆ తర్వాత పార్లమెంట్ మెంబర్ గా కూడా గెలిచిన తర్వాత కూడా సైకిల్ మీదే పార్లమెంటు సమావేశాలకి వెళ్లేవారని ఈనాడు అటువంటి నాయకులు ఎవరు కనిపించడం లేదని గెలిచిన వెంటనే పార్టీలు మారే నాయకులు ఉన్నారే తప్ప సుందరయ్య లాగా పనిచేసే ప్రజా ప్రతినిధులు కనిపించడం లేదని గుర్తు చేశారు ఇంకా అనేక సమస్యల మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో సాగునీరు తాగునీరు విద్య వైద్యం కోసం ఎనలేని పోరాటం చేశాడని గుర్తు చేశారు అదే బాటలో యలమంచి సీతారామయ్య దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి దుమ్ముగూడెం లాంటి చోట మారుమూల గ్రామాలకు కూడా కరెంటు రోడ్లు చెరువులు అనేక సమస్యలు పరిష్కారం కోసం పనిచేసినటువంటి నాయకుడు సీతారామయ్య వారి యొక్క స్ఫూర్తితో దుమ్ముగూడెం మండలంలో మళ్లీ సిపిఎం పార్టీ ఎర్ర జెండాను గ్రామ గ్రామాన ఎగరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య కొర్సా చిలకమ్మ సరియం కోటేశ్వరావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు మర్మం సమ్మక్క సర్పంచులు సరియం రాజమ్మ తుర్రం నవీన్ ఉప సర్పంచ్ బైరెడ్డి సతీష్ మడివి వరాల దేవి మండల కమిటీ సభ్యులు అహ్మద్ బేగ్ కాక కృష్ణ మడకం మహేంద్రనాథ్ గుడ్ల సాయి రెడ్డి తెల్లం ధర్మయ్య గుడ్ల రామ్మోహన్ రెడ్డి గుడ్ల తాతారావు కోడి వీరస్వామి బిల్లా ముత్యాలరావు, బొల్లి సాయిబాబు అంజిరెడ్డి నల్లగొర్ల ప్రభాకర్ కల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల ఆరోగ్య పరిరక్షణ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు

**– జన జాతీయ గరిమ ఉత్సవ్ కార్యక్రమంలో ఐటీడీప పీవో రాహుల్ వెల్లడి**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు మౌలిక వసతులు కల్పించడానికి జన జాతీయ గరిమ ఉత్సవ్ 2026 ననుసరించి తెలంగాణ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వము ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు మంగళవారం జన్ జాతీయ గరిమ ఉత్సవ్ 2026 కార్యక్రమంలో భాగంగా మండలం ఎంపీడీవో కార్యాలయంలోనీ ఆవరణలో వివిధ గ్రామాల సర్పంచుల సమక్షంలో మొక్కలు నాటిన అనంతరం ఆయన సర్పంచులకు కొన్ని సూచనలు ఇస్తూ ఈ నెల 19 నుండి 25వ తేదీ వరకు ఏజెన్సీ ఏరియాలోని 130 గిరిజన గ్రామాలలో జెన్ జాతీయ గరిమ ఉత్సవ్ మరియు జెన్ భాగీ దారి సబ్సే దూర్ సబ్సే పహలే అనే నినాదంతో మీ గ్రామాలకు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వస్తున్నందున మీ గ్రామాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడానికి ఆదిశేవా కేంద్రాలలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో తీర్మానం చేసి ఐటీడీఏ పరిధిలో మరియు జిల్లా కలెక్టర్ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి మిగతా వాటిని కేంద్ర ప్రభుత్వానికి నివేదించి త్వరలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అన్నారు అందుకు గ్రామ సర్పంచులు తప్పనిసరిగా మీ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి వారికి కావలసిన మౌలిక వసతులు అలాగే రేషన్ కార్డులు బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డులు జాబ్ కార్డులు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇన్కమ్ సర్టిఫికెట్లు ఓటర్ ఐడి కార్డులు ఇతర భీమాకు సంబంధించిన కార్డులను అవసరం ఉన్నవారికి ఈనెల 25 వరకు అందించడానికి కృషి చేస్తామని అన్నారు అనంతరం అంజుబాక గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును సందర్శించి గ్రామ మహిళలకు పలు సూచనలు ఇస్తూ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన మహిళల ఆరోగ్య పరిరక్షణకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ ఉండాలని అన్నారు వారం రోజులపాటు నిర్వహించే మెడికల్ క్యాంపులలో గ్రామ ప్రజలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి తీవ్రతను బట్టి వైద్యులు తగిన మందులు అందిస్తారని వారి పరిధిలో నయంకానీ వ్యాధులు ఏమైనా ఉంటే వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించే వైద్య చికిత్సలు అందిస్తారని అందుకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అలాగే 14 15 సంవత్సరాల బాలబాలికలకు భవిష్యత్తులో గర్భాశయం క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా ప్రత్యేకంగా వ్యాక్సిన్లు వైద్య ఆరోగ్య శాఖ తరపున వేస్తున్నందున తప్పనిసరిగా ఆ బాలికలను గుర్తించి వ్యాక్సిన్లు వేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఏ డి ఎం హెచ్ ఓ సైదులు తాసిల్దార్ అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ మేనేజర్ ఆదినారాయణ రాంబాబు డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీధర్ వైద్యాధికారి రుక్మాకర్ రెడ్డి సర్పంచ్ కొమరం శాంతమ్మ పంచాయతీ సెక్రెటరీ సంధ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చూసుకోవాలి

**– ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త:** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న సూత్రాన్ని



ప్రజలు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వారి దైనందన జీవితంలో భాగంగా పర్యావరణం పచ్చధనం పరిశుభ్రంగా ఉండాలంటే తప్పనిసరిగా పర్యావరణాన్ని కాపాడుకొనుటకు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆవరణలో జెన్ జాతీయ గరిమ ఉత్సవ్ 2026 మరియు జన్ భాగీ దారి సబ్సే దూర్ సబ్సే పహలె కార్యక్రమం సందర్భంగా యూనిట్ అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని 130 గిరిజన గ్రామాలలో జన్ జాతీయ గరిమ ఉత్సవ్ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు మరియు అంగన్వాడి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ బిల్డింగులలో ఈ కార్యక్రమానికి నియమించబడ్డ అధికారులు ఈ రోజు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపడతారని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మారుమూల గిరిజన ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ఈనెల 19 నుంచి జన జాతీయ గరిమ ఉత్సవాలను ప్రారంభించి 25వ తేదీ వరకు ఆయా గ్రామాలలో గిరిజనులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు తప్పనిసరిగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారని అన్నారు. దానిలో భాగంగా ఈ రోజు మనం పని చేసే కార్యాలయాలలో మనకు ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచి వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. చెట్లను పెంచడం వలన పరిసరాలు శుభ్రంగా ఉండి మనకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవని అందుకు ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షి ంచుకుంటూ ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మానవాళి అంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని, అందుకు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షి ంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పి వి టి జి అధికారి గన్య, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఎల్ టి ఆర్ మనిధర్, ఇల్లందు ఏ టి డి ఓ భారతీదేవి మరియు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు హరికృష్ణకు సన్మానం

**– సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పొదెం వీరయ్య**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లక్ష్మినగరం లో నూతనంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అధిష్టానం నియమించిన తెల్లం హరికృష్ణ కు కార్యకర్తలు మంగళవారం సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని నూతన మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మండలంలో పార్టీ అభివృద్ధి కీ పాటు పడాలని మండలంలో అతి పెద్ద పార్టీగా కాంగ్రెస్ పార్టీ ని నిలపాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలని ప్రభుత్వం పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు మాజీ మండల అధ్యక్షులు వీరామాచినేని వినీల్ ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారుఇటీవల జిల్లా కార్యదర్శిగా నియమించబడిన లంక శ్రీనివాసరావు (అబ్బులు ) ను రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సత్కరించారుఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుల త్నెల్ల హరికృష్ణ మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో పార్టీకోసం శక్తి వంచన లేకుండా కష్టపడి పనిచేసి మండలంలో అతిపెద్ద పార్టీగా నిలుపుతానని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీపీ జడ్పిటిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వచ్చే శాసనసభ పార్లమెంటు ఎన్నికలకు మండలంలో పార్టీని అగ్రభాగాన నిలబెడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మట్టా వెంకటేష్ తునికి జయరావు పర్సిక తులసమ్మ జలకం జయశ్రీ తెల్లం లలిసీనియర్ కాంగ్రెస్ నాయకులు నటరాజ స్వామి జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ది దేవా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్ మహిళా కాంగ్రెస్ మద్ది కుమారి కెల్లా శేఖర్ గడ్డం బాలాజీ జీరి సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ కారం నవీన్ మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి వెంకటరమణ గోసంగి నరసింహారావు కాక రాజులు సోయం నరసింహారావు కుర్సం మారయ్య కాగితాల శివరామ కృష్ణ ,డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు కోలపూడి వరుణ్ సందీప్ రెడ్డి వాసం రామ్ కుమార్ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంజుబాక గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

**- ఐటిడిఎ పి ఓ రాహుల్‌కు వినతిపత్రం అందించిన సర్పంచ్ కొమరం శాంతమ్మ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజుపాక గ్రామపంచాయతీ అంజుబాక గ్రామంలో లో జన జాతీయ గ్రామ ఉత్సవ్ మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఎ పి ఓ రాహుల్ కి స్థానిక సర్పంచ్ కొమరం శాంతమ్మ వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా శాంతమ్మ మాట్లాడుతూ జడ్ వీరభద్రపురం టు కొమరం వారి గుంపుకు 1800 మీటర్లు గ్రావెల్ రోడ్ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు చదువులు మానేశారని అనునిత్యం రైతులు నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం సాగిస్తూ ఉంటారని వర్షాకాలం వస్తే రెండు గుంపుల మధ్య రాకపోకలు నిలిచిపోతాయని అంజుపాక ప్రభుత్వ పాఠశాలలో 60 మంది పై చిలుకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని మరుగుదొడ్లు మరమత్తులకు గురై నిరుపయోగంగా ఉన్నాయని మరుగుదొడ్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి



నిర్మాణం చేపట్టాలని జడ్ వీరభద్రపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పాత భవనాన్ని తొలగించాలని ఆ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉండి విష సర్పాలు సంచరిస్తున్నాయని పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం లో వెళ్ళే చిన్న పిల్లలు బాలింతలు గర్భిణీ స్త్రీలు నిత్యం తిరుగుతూ ఉంటారని పాఠశాలకు కొమరం వారి గుంపు మినీ అంగన్వాడీ కు ప్రహరీ గోడ నిర్మాణం చెయ్యాలని గ్రామ పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు పిఓ రాహుల్ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా పిఓ స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమరం చంటి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య గ్రామస్తులు సురేష్ సునీల్ జంపన్న చిట్టెమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్వో తుకారాం రాథోడ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 19:**



మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపకేంద్రం నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. విధి నిర్వహణ సమయాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరక్ష  ్యం చేస్తే సహించేది లేదని అన్నారు. కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని అన్నారు. గ్రామస్థులకు ఆరోగ్యం పట్ల తగిన అవగాహన కల్పిస్తూ, వ్యాధి నివారణా చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.

# పాత పద్ధతిలోనే అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి: జిల్లా కమిటీ డిమాండ్

**- తొలుత 4 కార్డులు ఇస్తామన్న డీపీఆర్ఓ ప్రతిపాదనను తిరస్కరించిన సభ్యులు**

**- ఎంప్యానెల్‌లోని అన్ని పత్రికల జర్నలిస్టులకు కార్డులు ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం..**

**కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త:**



ప్రభుత్వం జారీ చేసిన కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత పద్ధతిలోనే అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జరిగిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై వాడీవేడిగా చర్చ జరిగింది. నిబంధనల ప్రకారం తొలుత కమిటీ సభ్యులతో పాటు పెద్ద పత్రికలకు జిల్లాకు 4 కార్డులు మాత్రమే అందిస్తామని డీపీఆర్ఓ అజ్గర్ హుస్సేన్ ప్రతిపాదించారు. అయితే దీనిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా




తిరస్కరించారు."మాకు కార్డులు ప్రస్తుతం అవసరం లేదు. జిల్లాలోని మండల స్థాయి రిపోర్టర్లకు కార్డులు అందించిన తర్వాతే మేము కూడా తీసుకుంటాం" అని సభ్యులు స్పష్టం చేశారు. మండలాల్లో పనిచేస్తున్న విలేకరులకు అన్యాయం జరిగేలా నాలుగు కార్డులు తీసుకునే ప్రసక్తే లేదని కలెక్టర్‌కు తేల్చిచెప్పారు.ఎంప్యానెల్‌లో ఉన్న ప్రతి పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకూ కార్డులు ఇవ్వాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. పెద్ద పత్రికలకు జిల్లా కేంద్రం, కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల వారీగా, ఎలక్ట్రానిక్ మీడియాకు జిల్లాలో 9 కార్డులు, కేబుల్ ఛానళ్లకు కూడా డిస్ట్రిక్ట్ కార్డులు ఇవ్వాలని కోరింది.దీనిపై స్పందించిన కలెక్టర్ అంకిత్,"జిల్లాలో ఏ రిపోర్టర్‌కు అన్యాయం జరగనివ్వం. మీ డిమాండ్లను దరఖాస్తు రూపంలో ఇవ్వండి. ఐ అండ్ పీఆర్ కమిషనర్‌తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చినట్టు కమిటీ ఒక ప్రకటన లో ప్రకటించారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి.వి. రమణారెడ్డి, వట్టికొండ రవి, ఎం.ఏ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, ప్రశాంత్, ఆర్టీసీ అధికారి వై.ఎన్. రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాపురంలో విద్యుత్ సమస్యను తీర్చాలి

**- కాంగ్రెస్ నేత సుమంత్ ఆధ్వర్యంలో వినతి**

**- సమస్య పరిష్కారానికి తక్షణమే స్పందించిన ఏఈ ప్రవీణ్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 19:**



మండల పరిధిలోని ఆదివాసీ గ్రామం అయిన ఆదివాసీ వీరభద్రాపురం ప్రజలు కొంతకాలంగా విద్యుత్తు సమస్య పట్ల ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో విద్యుత్ సమస్యను తీర్చాలని పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఎంతోకాలంగా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దుద్దుకూరు సుమంత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం సబ్స్టేషన్ కార్యాలయం వద్దకు జై ప్రవీణ్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా వీరభద్రాపురం ప్రజల విద్యుత్ సమస్యను స్వయంగా పరిశీలించి, స్పందించిన ఏఈ ప్రవీణ్ సిబ్బందితో సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడం గమనార్హం.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలంటూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ములకలపల్లి, మే 19 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్ ), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలోని చలమన్‌నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం చమురు కంపెనీలు అంతర్జాతీయ సంక్షోభాన్ని సాకుగా చూపుతూ గత వారం రోజులుగా లీటరుపై రూ.3 నుంచి రూ.4 వరకు ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నాయని విమర్శించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన సమయంలో పెట్రోల్ రూ.70, డీజిల్ రూ.60 ఉండగా, ప్రస్తుతం పెట్రోల్ రూ.114, డీజిల్ రూ.98కి చేరిందన్నారు.చమురు ధరల పెరుగుదల వల్ల రవాణా, వ్యవసాయ రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పన్నుల భారాన్ని తగ్గించి ధరలను అదుపు చేయాలని, లేకపోతే ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, తోడెం దుర్గా, పోతుగంటి లక్ష్మణ్, కోర్సా రామకృష్ణ, వాసం బుచ్చిరాజు, కురసం ముత్యాలరావు, కల్లూరి పద్మ, గోనెల రమేష్, కొప్పుల మోహనరావు, బండారు రామారావు, సవల్ల శివ, నరేందర్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# పచ్చిరొట్ట ఎరువులతో అధిక దిగుబడులు..

**- వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ పిఎసిఎస్ చైర్మన్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ**

**అన్నపురెడ్డిపల్లి, మే19,ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార గుంపెన సంఘంలో పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ కార్యక్రమంను పిఎసిఎస్,వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం ప్రారంభించారు. పంటల్లో అధిక దిగుబడులును రైతులు సాధించవొచ్చని. పంట పొలాల్లోని వరికోయ్యలను రైతులు కాల్చవొద్దని కోరారు.కొయ్యలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యం నెలకొనడంతో పాటు భూసారం దెబ్బతింటుందని. వ్యవసాయ అధికారి పి రవికుమార్ తెలిపారు. ఎరువు విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు పి రవికుమార్, సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి అనూష, పిఎసిఎస్ సీఈవో కుంచారపు శ్రీనివాసరావు,వ్యవసాయ విస్తరణ అధికారిణి సంధ్య, రైతులు ఉన్నారు.



# సూరారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**పాల్వంచ ,మే 19, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సూరారం గ్రామపంచాయతీలో సర్పంచ్ సోడియం మహేశ్వరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్యులు ప్రజలను పరీక్షించి అవసరమైన సూచనలు చేశారు.శిబిరంలో రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోడియం మహేశ్వరి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు 30 శాతం వేతన పెంపు కల్పించాలి

**- తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన సంఘ నాయకులు**

పాల్వంచ ,మే 19,(ప్రభాతవార్త):






తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ఆధ్వర్యంలో సంఘ నాయకులు తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్లను కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వివరించారు.ప్లానింగ్ అప్రూవల్ బోర్డులో సమగ్ర శిక్ష ఉద్యోగులకు కేవలం 5 శాతం మాత్రమే వేతన పెంపు ప్రతిపాదించడం అన్యాయమని పేర్కొంటూ, కనీసం 30 శాతం వేతన పెంపు కల్పించేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు. ఈ విషయాన్ని గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్పీడీ) దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు.అదేవిధంగా సమ్మె విరమణ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన నాన్‌ఫైనాన్షియల్ హామీలను కూడా అమలు చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు బట్టు, సీఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కార్యదర్శి జానకిరాములు,శ్రీధర్, రాజు,బిందు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో "పొన్నెకంటి" కుటుంబం...

**- మాణిక్యమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానం**

కొత్తగూడెం టౌన్, మే 19 (ప్రభాతవార్త):



సేవా కార్యక్రమాల్లో పొన్నెకంటి కుటుంబం ఎల్లప్పుడూ ముందుటుందని ఆర్టీసీ కంట్రోలర్ యాస విష్ణుమూర్తి అన్నారు. మాజీ రెవిన్యూ శాఖ ఉద్యోగి పొన్నెకంటి సత్యం సతీమణి పొన్నెకంటి మాణిక్యమ్మ 4 వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి వారి కుమారుడు, సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పొన్నెకంటి సంజీవరాజు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తగూడెం బస్టాండ్ ప్రాంతంలో భిక్షాటన చేయుచున్న వారికి ఆద్వారా బిర్యానీ పొట్లాలు అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ కంట్రోలర్ యాస విష్ణుమూర్తి మాట్లాడుతూ... సత్యం స్వచ్ఛంద సంస్థ ద్వారా పొన్నెకంటి మాణిక్యమ్మ 4 వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం బీదలకు, భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, బీదలకు ఒక పూట భోజనం పెట్టాలని ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారి హరి, వేములపల్లి హేమంత్ కుమార్, గునిగంటి వసంత, రాధమ్మ, భీమవరపు ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లులు విడుదల చేయాలి

కొత్తగూడెం కార్పొరేషన్, మే 19 (ప్రభాతవార్త):



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెంలోని నూతన వెన్నెల నగర్ కాలనీలో సుమారు 270 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వెంటనే బిల్లులు మంజూరు చేసి అర్హులకు అందజేయాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ అన్నారు. అక్కడ బేస్మెంట్ గోడలు స్లాబ్ లెవల్లో కట్టిన వారికి కొంతమందికి మొదటి బిల్లు కూడా పడలేదని మంగళవారం జరిగిన ఇందిరమ్మ నిర్మాణ లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్లులు పెండింగ్ ఉండడం వల్ల ఇండ్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయని అలానే కొనసాగితే ఇండ్లు మొండి గోడలు గా మిగిలిపోయే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇందిరమ్మ బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

# బదిలీ అయినా, బదిలీపై వచ్చిన ఎస్సైలకు సన్మానం...

రుద్రంపూర్, మే 19 (ప్రభాతవార్త):



విధి నిర్వహణలో నిబద్ధత చూపి ప్రజలకు చేరువగా పనిచేసిన ఎస్ఐల సేవలు చిరస్మరణీయమని కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వన్ టౌన్ కు వెళుతున్న ఎస్ఐ కిషోర్ , జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన ఎస్ఐ మనీషా లను టూ టౌన్ సీఐ ప్రతాప్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సహచర అధికారులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# గుండ్లరేవు, బేతాళపాడులో ఉపాధి పనులపై సమీక్ష

**- హాజరైన ఏపీడి కుడుముల విజయభాస్కర్ రెడ్డి**

జూలూరుపాడు, (ప్రభాతవార్త, మే 19:



మండల పరిధిలోని గుండ్లరేవు, బేతాళపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ భూక్యా చంద్రబాబు, సునీత అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి పథకంపై మంగళవారం అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధిహామీ పథకం ఏపీడి కుడుముల విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ పనుల గురించి అవగాహన కల్పించారు. సమీక్ష అనంతరం ఉపాధి పథకం కింద చేపట్టే పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం గురించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్, ఏపీవో రామారావు, ఈసీ సైదులు, కార్యదర్శి కార్తీక్, టెక్నికల్ అసిస్టెంట్లు వీరభద్రం, ధనలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, రవి పలువురు పాల్గొన్నారు.




# రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతున్నాం

**- గోదాములకు 2,19,729.5 క్వింటాళ్ల మొక్కజొన్న తరలింపు**

**- రవాణా కోసం 458 లారీలు, 131 ట్రాక్టర్లు**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మే 19 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, హమాలీ, రవాణా తదితర ఏర్పాట్లు సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్యాక్స్ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు మొత్తం 3,76,288 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. అందులో 2,19,729.5 క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో 1,56,558.5 క్వింటాళ్ల మొక్కజొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు . మంగళవారం ఒక్కరోజులోనే 10,091.5 క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించినట్లు తెలిపారు. రవాణా కోసం 458 లారీలు, 131 ట్రాక్టర్లు వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. అదనంగా మరో 1,50,000 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. యెల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ, జూలూరుపాడు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్నను త్వరితగతిన గోదాములకు తరలిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రైతుల ఖాతాల్లో చెల్లింపులు వేగంగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆ ప్రకటనలో తెలిపారు.

# దేశవ్యాప్త కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ సమ్మెకు టీఎంఎస్ఆర్‌యూ మద్దతు

పాల్వంచ ,మే 19,(ప్రభాతవార్త):

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ), తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (టీటీసీడీఏ) పిలుపునిచ్చిన మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యూ) సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు యూనియన్ కొత్తగూడెం శాఖ కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు. ఈ సమ్మె ప్రజల ఆరోగ్యం,ఫార్మా రంగ పరిరక్షణకు అవసరమని ఆయన పేర్కొన్నారు.ఆన్‌లైన్ మందుల విక్రయాలు నియంత్రణ లేకుండా కొనసాగడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ల సలహా లేకుండా మందులు కొనుగోలు చేయడం వల్ల తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశముందని అన్నారు భారీ డిస్కౌంట్లతో చిన్న వ్యాపారులను దెబ్బతీస్తున్న కార్పొరేట్ సంస్థలపై నియంత్రణలు విధించాలని, నకిలీ,నాసిరకం మందుల విక్రయాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈఫార్మసీ వ్యవస్థ వల్ల రిటైల్ మెడికల్ షాపులతో పాటు సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కార్పొరేట్ కంపెనీలు అమ్మకాల లక్ష్యాల పేరుతో ఉద్యోగులపై అధిక ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. మందుల ధరలను మార్కెట్ ఆధారంగా కాకుండా ఉత్పత్తి ఖర్చు ఆధారంగా నిర్ణయించాలని కోరారు.ప్రజల ఆరోగ్యం,ఔషధ రంగ భవిష్యత్తు,ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఏఐఓసీడీ డిమాండ్లను పరిష్కరించాలని టీఎంఎస్ఆర్‌యూ తరఫున దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి వేడుకలు

**మధిర మే 19 ప్రభాతవార్త:**

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అనుసరిస్తూ తుది వరకు ప్రజాసేవ కు అంకితమైన ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు. మంగళవారం పుచ్చలపల్లి 41వ వర్ధంతి సభ స్థానిక బోడెపుడి భవన్ నందు పడకండి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ కమ్యూనిస్టు అని విలువలతో కూడిన జీవితాన్ని జీవించి నేటి తరం యువతకు రాజకీయ నాయకులకు ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. రాజకీయాలు అంటే ప్రజాసేవ తప్ప మరొకటి కాదు అని అలాంటి ప్రజాసేవన నిస్వార్థంగా నిర్వర్తించేందుకు అవినీతి దురాశ వంటివి ప్రబలకుండా నిస్వార్థంగా పనిచేసిన మహనీయుడని అన్నారు. ప్రజాసేవ కొరకు తమకు పిల్లలు వద్దని నిర్ణయించుకొని ప్రజలని తమ పిల్లలుగా భావించి పనిచేసిన మహనీయుడని కొనియాడారు వారి



వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర ఓట్ల శంకర్రావు తెలప్రోలు రాధాకృష్ణ పంతంగి నాగయ్య పెంటి వెంకట్రావు బాజినేని వెంకటబాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య కొంగర రంగయ్య తొర్లికొండ రామకిషోర్ నాయకులు ఉన్నారు.




## సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం: సిపిఎం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** వర్గ పోరాటాలు సామాజిక పోరాటాలు సాగించడమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శ జీవి అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య తన కుటుంబం నుండి వర్గ,సామాజిక పోరాటం ప్రారంభించారని అన్నారు. మూడ ఆచారాలకు, నమ్మకాలకు వ్యతిరేకంగా కృషి చేశారని, తదితర పోరాటాలు సేవలపై కొనియాడారు. రానున్న కాలంలో ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం చెందుతుందని తక్షణమే హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఐదు పంచాయతీలను వెంటనే భద్రాచలంలో కలపాలని కరకట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. సభకు ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేయగా పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ యలమంచి సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పి.సంతోష్, కుమార్, డి సీతాలక్ష్మి ్ర వార్డు మెంబర్ ఇరప అనసూయ, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, చుక్క మాధవరావు, యు జ్యోతి, ఎస్ అజయ్ కుమార్, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కొలగాని రమేష్,కుంజా శ్రీనివాస్, కనక శ్రీ, సంధ్ర భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, డి రామకృష్ణ,కుంజా విజయ, జి ఝాన్సీ,వై పూర్ణిమ, అల్లాడి సత్యవతి కాక రమణ రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ ధరలపెంపుపై ఆటోను లాగి సిపిఎం వినూత్న నిరసన

**మధిర, మే 19 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిరలో ధర్నా నిర్వహించి, ఆటోను లాగుతూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతోందన్నారు. యుద్ధాల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, తగ్గినప్పుడు మాత్రం ధరలను తగ్గించడం లేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర సరుకుల ధరలు కూడాపెరుగుతున్నాయని



తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను నియంత్రించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ మండల కార్యదర్శి పడకండి మురళి, మందా సైదులు, డివిజన్ నాయకులు రామ నరసయ్య, మల్లారం సర్పంచ్ మందడపు ఉపేంద్ర, ఓట్ల శంకర్రావు, రాధాకృష్ణ, మల్లాచారి, పెంటి వెంకటరావు, పట్టణ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**- మల్లారం-వల్లభి మార్గంలో తెల్లవారుజామునే దూసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు**

**- చర్యలు కఠినతరం చేయాలని ప్రజల డిమాండ్**

**ముదిగొండ ప్రభాతవార్త, మే 19:**

అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా మళ్లీ ఊపందుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా మల్కాపురం గ్రామం నుంచి భారీ ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాలైన మల్లారం, వల్లభి మీదుగా ప్రతిరోజూ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఇసుకతో నిండిన వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులు, నిఘా బృందాలు, ప్రత్యేక తనిఖీలు వంటి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నప్పటికీ అక్రమ రవాణాదారులు కొత్త మార్గాలను ఎంచుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమ వ్యాపారులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక వాహనాల రాకపోకల కారణంగా గ్రామీణ రహదారులు దెబ్బతింటుండటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తెల్లవారుజామున వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు రావడం వల్ల ప్రమాదాల భయం కూడా నెలకొంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఈ అక్రమ రవాణాపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు, గనుల శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కిష్టాపురం హత్య కేసులో పురోగతి

**- ట్రయాంగిల్ అక్రమ ప్రేమ కథలో బలైన మహిళ**

**- పోలీసుల విచారణలో వెళ్ళడైన వైనం**

**- పోలీసుల అదుపులో వివాహిత హత్య కేసు నిందితుడు?**

**మధిర మే 19 ప్రభాతవార్త :**

గత వారం మండల పరిధిలోని కిస్టాపురం వెంచర్ లో హత్యకు గురైన వివాహిత గోపిశెట్టి కల్పన (26) కేసులో పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో పలు అంశాలు వెలుగు చూసినట్లు తెలిసింది. మృతురాలు ఎన్టీఆర్ జిల్లా మేడూరు గ్రామానికి చెంది ఐదేళ్ల క్రితం మైలవరం మండలం గొర్రగూడెం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్య భర్తల మధ్య నెలకొన్న వైవాహిక అనుమానపు వివాదాల నేపథ్యంలో రెండేళ్ల క్రితం కొడుకును తనతో ఉంచుకున్న భర్త నాగరాజు మృతురాలికి దూరంగా ఉంటున్నాడు. కొంతకాలంగా మృతురాలు జీవన భృతి కోసం మధిర పట్టణంలోని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నది. ఈమెకు కోలాటం ఇతర సాంస్కృతిక నృత్యాలలో ప్రావీణ్యము ఉండడంతో తరచుగా కోలాట బృందాలతో కలిసి ప్రదర్శనలు ఇస్తూ ఉండేది. ఈ క్రమంలో కల్లూరు మండలం కు చెందిన భాస్కర్ రావు అనే బ్యాండ్ మేళం సభ్యునితో సాన్నిహిత్యాన్ని పెంచుకుంది. అతనితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్న క్రమంలో గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ చెన్నారావు( 30) అనే కార్ డ్రైవర్ తో పరిచయం ఏర్పడుతుంది. మధిరలో తాను పనిచేసే ప్రదేశానికి వెళ్లేందుకు తరచుగా చెన్నారావు సహాయాన్ని కోరేది. ఇతనితో కూడా సన్నిహితంగా మెలుగుతూ అక్రమ సంబంధాన్ని కొనసాగించింది. ఈ విషయం భాస్కరరావుకు తెలియడం భాస్కరరావుతో మృతురాలు సంబంధాన్ని కొనసాగించడం నచ్చని చెన్నారావు మృతురాలు కల్పన భర్త నాగరాజు కు భాస్కర్ రావు తో సంబంధాన్నికొనసాగిస్తుందంటూ సమాచారం అందించి వారి మధ్య ఉన్న బంధాన్ని తొలగించేందుకు ప్రయత్నించాడు. తన భార్య వ్యవహార శైలి నచ్చని నాగరాజు ఆమెకు దూరంగా ఉంటున్న క్రమంలో భాస్కర్ రావు తో సంబంధాన్ని కొనసాగిస్తున్న విషయం తెలుసుకున్న నాగరాజు ఈ విషయాన్ని పట్టించుకోకుండా వదిలేయడం జరిగింది. కేవలం మృతురాలు కల్పన తనకు మాత్రమే సొంతం కావాలని కోరుకున్న చెన్నారావు భాస్కరరావు ను బెదిరించడంతో తనకు కల్పనతో ఉన్న సంబంధం నేపథ్యంలో ఆమె వద్ద ఉన్న ఫోటోలు ఇతర వాట్సాప్ మెసేజ్ లు తొలగించాలని భాస్కరరావు నాగరాజుకు మృతురాలు కల్పనను కోరాడు. ఈ క్రమంలో గత శుక్రవారం మృతురాలు ఇంటి నుండి మధిరకు వచ్చే క్రమంలో ఆమెను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్న చెన్నారావు కృష్ణాపురం వెంచర్ సమీపంలోని మామిడి తోటలోకి తీసుకువెళ్లాడు. ఆ ప్రాంతానికి భాస్కరరావును కూడా రమ్మని కబురు చేయడంతో భాస్కరరావు కూడా కృష్ణాపురంకు వస్తానని చెప్పడం జరిగింది. కాగా కృష్టపురం వెంచర్కు చేరుకున్న మృతురాలు కల్పన చెన్నారావుల మధ్య వివాదం చెలరేగింది. మృతురాలు తను భాస్కరరావు తో కూడా సంబంధం కొనసాగిస్తానని నీవు కూడా నాకు కావాలని తన వాదనను వినిపించడంతో కళ్యాణిని తనకు మాత్రమే సొంతం చేసుకోవాలన్న ఆలోచనతో ఉన్న నిందితుడు చెన్నారావు మృతురాలి ముఖంపై బలంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలో పడిపోవడం తో భయాందోళనకు గురైన చెన్నారావు మృతురాలి మెడకు ఉన్న చున్నీ బలంగా లాగి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. కాగా ముందస్తు సమాచారంతో కిష్టాపురానికి చేరుకున్న భాస్కరరావు కళ్యాణికి నిందితుడు చెన్నారావుకు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో వెనుతిరిగి వెళ్ళిపోయాడు. కల్పనని హత్య చేసిన అనంతరం నిందితుడు నాగరాజు తన సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి నేరుగా హైదరాబాద్ కు వెళ్లి తల దాచుకున్నాడు. కాగా సంఘటన వెలుగు చూడడం మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని సిఐ డి. మధు నేతృత్వంలో నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ను ఏర్పాటుచేసి దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితుడు ఉపయోగించిన ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మంగళవారం అతనిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో మృతురాలు కల్పన ప్రేమించి పెళ్లి చేసుకుని వక్ర మార్గాన్ని ఎంచుకొని తన వైవాహిక జీవితంను నాశనం చేసుకోవడంతో పాటు తర్వాత నేరపిన అక్రమ సంబంధాలు చివరకు ఆమె ప్రాణాలను బలి తీసుకునేందుకు కారణమైందని పోలీసుల విచారణలో వెల్లడైందనేది గమనార్హం. భార్యతో పాటు ఇరువురు పిల్లలు కలిగిన నిందితుడు చెన్నారావు అక్రమ సంబంధం మోజులో క్షణికావేశంలో కళ్యాణిని హత్య చేసి కటకటాల పాలు కావడం కొస మెరుపు. పోలీసుల అదుపులో ఉన్న చెన్నారావును బుధవారం అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరు పరిచే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## బావోజితండాలో కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభ



**లక్ష్మీదేవిపల్లి, మే 19 ప్రభాతవార్త:**
మండలంలోని బావోజితండా గ్రామంలో భారత కమ్యూనిస్టు ఉద్యమ మహానేత, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సుందరయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా వాంకుడోత్ కొబల్ వ్యవహరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం నేత అన్నరపు సత్యనారాయణ మాట్లాడుతూ... కామ్రేడ్ సుందరయ్య జీవిత విశేషాలు, ఆయన చేసిన త్యాగాలు, పేదల కోసం చేసిన పోరాటాలను ఎంతో హృదయపూర్వకంగా వివరించారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలని, రైతులు, కార్మికులు, కూలీల హక్కుల కోసం సుందరయ్య జీవితాంతం కష్టపడ్డారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చారిత్రాత్మకమని, ప్రజల కోసం నిరంతరం పోరాడిన నిజమైన ప్రజానాయకుడు సుందరయ్య అని కొనియాడారు. నేటి యువత సుందరయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వాంకుడు అమర్ సింగ్,తేజ వత్తు వెంకన్న, వాంకుడోత్ సురేష్, కళ్యాణ్, గోపి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ఏఎండీఆర్ ఫౌండేషన్ చేయూత

- ఉచితంగా 3 నెలల బ్యూటీషియన్ కోర్సు ప్రారంభం
- తొలి బ్యాచ్‌లో 200 మంది మహిళలు హాజరు
- శిక్షణ తర్వాత ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న నిర్వాహకులు..



**కొత్తగూడెం టౌన్, మే 19 ప్రభాతవార్త:**
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి వైపు నడిపించేందుకు ఏఎండీఆర్ ఫౌండేషన్ ఫర్ సోషల్ చేంజ్ ముందడుగు వేసింది. ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎండి ఆదిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో సోమవారం ఉచిత బ్యూటీషియన్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. తొలి బ్యాచ్‌లోనే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది మహిళలు, యువతులు శిక్షణకు హాజరు కావడం విశేషం.కోర్సు వివరాలు: మూడు నెలల పాటు కొనసాగే ఈ శిక్షణను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. థ్రెడ్డింగ్, ఫేషియల్, హెయిర్ కటింగ్, మెహందీ, మేకప్, బ్రైడల్ మేకప్ వంటి అన్ని అంశాల్లో అనుభవజ్ఞులైన నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్‌తో పాటు స్వయంగా బ్యూటీ పార్లర్ పెట్టుకునేందుకు, ఉపాధి పొందేందుకు మార్గదర్శకం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎండి ఆదిల్ మాట్లాడుతూ, "పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే మా లక్ష్యం. నేడు బ్యూటీషియన్ రంగంలో మంచి డిమాండ్ ఉంది. ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందే అవకాశం ఉండటంతో కుటుంబానికి ఆసరాగా నిలబడొచ్చు. అందుకే పూర్తి ఉచితంగా నాణ్యమైన శిక్షణ ఇస్తున్నాం. భవిష్యత్తులో టైలరింగ్, కంప్యూటర్ కోర్సులు కూడా ప్రారంభిస్తాం" అని అన్నారు.ఫౌండేషన్ సెక్రటరీ డా. సాయి ప్రసన్న మాట్లాడుతూ, "మహిళా సాధికారత కేవలం మాటలకే పరిమితం కాకూడదు. ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. శిక్షణతో పాటు బ్యాంకు రుణాలు, మార్కెటింగ్‌పై అవగాహన కల్పిస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి వసీం, అభిలాష్ మౌర్య, షేక్ నయీమ్, ఎస్డీ నదీమ్, ప్రశాంత్ నగర్ సర్పంచ్ లైలా తదితరులు పాల్గొన్నారు. శిక్షణకు వచ్చిన మహిళలు ఫౌండేషన్ సేవలను అభినందించారు. పేద మహిళలకు ఇలాంటి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఫోన్ నంబర్: శిక్షణ పొందాలనుకునే మహిళలు ఏఎండీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఏఐటీయూసీ
- ఐ.ఎన్.టి.యు.సి నేత రజాక్



**రుద్రంపూర్, మే 19 ప్రభాతవార్త:**
ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రజాక్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కార్మికులను మభ్యపెడుతున్నటువంటి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు అని మాట్లాడారు. సింగరేణిలో ఏఐటీయూసీ గెలిచిన తర్వాత సింగరేణి యాజమాన్యం కార్మిక వర్గానికి నష్టం జరిగే ఎటువంటి ఏ సర్క్యులర్ వచ్చినప్పటికీ గుర్తింపు సంఘం యాజమాన్యంతో మాట్లాడకపోవడంపై గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని గుర్తింపు సంఘం నాయకులు కేవలం వాళ్ల అస్తిత్వం కోసం మాత్రమే కార్మికులను మభ్యపెడుతున్నారని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మండిపడ్డారు. సింగరేణి సంస్థలో గతంలో ఎన్నడు లేని విధంగా సుదీర్ఘకాలంగా అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేసినటువంటి ఉద్యోగులను వాళ్ల సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ గా అదే ఏరియాలో సర్దుబాటు చేసే ప్రక్రియ ఉండేదని , ఇప్పుడు యాజమాన్యం కార్మిక వర్గానికి నష్టం చేకూరే విధంగా వివిధ ఏరియాలను కలిపి సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్స్ నియామకం చేపట్టడం వల్ల ఏరియాలో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. అదేవిధంగా గతంలో సరిగ్గా విధులకు హాజరుకాని ఉద్యోగులను , వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించి విధులకు హాజరయ్యే విధంగా చూసేవారని , కానీ ఇప్పుడు ఎలాంటి కౌన్సిలింగ్ లేకుండా విధులకు హాజరుకాని ఉద్యోగులకు 150 మాస్టర్లు ఉండాలని నిబంధనల సర్క్యులర్ రావడం , మాస్టర్లు పూర్తికాని ఉద్యోగుల ఇంక్రిమెంట్ కోత విధానం లాంటి కార్మికులకు నష్టం జరిగే విధానాలను యాజమాన్యం ప్రవేశపెట్టినప్పటికీ చోద్యం చూస్తున్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు అని మాట్లాడారు. కార్మిక వర్గం గుర్తింపు సంఘం చేసే ప్రతి పనిని గమనిస్తుందని భవిష్యత్తులో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి యూనియన్ నాయకులకు కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి మెడికల్ బోర్డు నిర్వహణ, సింగరేణిలో నూతన బొగ్గు గనులు, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మారు పేర్లు సమస్య పరిష్కరిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## క్రీడాకారులు తమ పేరు నమోదు చేసుకోండి...

**కొత్తగూడెం టౌన్, మే 19 ప్రభాతవార్త:**
ఈనెల 24వ తేదీన హైదరాబాద్ అంబర్పేట్ జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ లో జరగబోవు సీనియర్ గ్రూప్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు వారి పేరు నమోదు చేసుకోవాలని ఖమ్మం జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రెటరీ హనుమంత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. క్రీడాకారులు మరింత సమాచారం కోసం 9866923395, 9908053539 సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం కళాకారులంతా ఐక్యం కావాలి

– ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు

**కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త:**



ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం కళాకారులంతా ఐక్యం కావాలని, కళల ద్వారా ప్రజల్లో అభ్యుదయ భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్య మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్‌లో 4వ రాష్ట్ర మహాసభల ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ సంస్కృతిని దెబ్బతీసే మనువాద ఫాసిస్టు భావజాలాన్ని ఓడిద్దాం అనే నినాదంతో ఈ మహాసభలు జరుగుతున్నాయని, ప్రజా కళాకారులు సమాజాన్ని చైతన్యపరిచే కర్తవ్యాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మే 25, 26 తేదీల్లో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయని ఆయన వెల్లడించారు. మే 25న ఇప్టా 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుండి నారాయణగూడా మార్వెల్ ఫంక్షన్ హాల్ వరకు ఐదు వేల మంది కళాకారులతో నిర్వహించే భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 26న హిమాయత్ నగర్ లోని తేరా ఫంథ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరగబోయే ప్రజానాట్య మండలి మహాసభలు, ఇప్టా ఆవిర్భావ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, సిపిఐ నాయకులు ఈటి నరసింహ, చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు శనిగారపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు మేదిని లక్షి ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు కటకం కొమరయ్య దార్ల లక్షి ్మ, జిల్లా కోశాధికారి రామడుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పూనెం సూరమ్మ చేతుల మీదుగా ప్రారంభం

**పాల్వంచ,మే 19,ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం ప్రల్లాంయిగూడెం గ్రామపంచాయతీలో ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పూనెం సూరమ్మ ప్రారంభించారు. క్యాంపులో గ్రామ ప్రజలకు రక్తపోటు, షుగర్, జ్వరాలు, గుండె సంబంధిత వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా హెచ్‌వీ సడాలు దేవి, ఎంఎల్‌హెచ్‌పీ ఈశ్వరి, ఎల్‌టీఎస్ శంకర్, ఏఎన్ఎమ్ రామదేవి, ఆశా వర్కర్ కోరెం యశోద, పంచాయతీ కార్యదర్శి మధు పాల్గొన్నారు.వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవ వేడుకలు

ఇల్లందు అర్బన్, మే 19, (ప్రభాతవార్త):

జాతీయ మానవ హక్కుల బాలల మరియు మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ జాతీయ అధ్యక్షుడు ఎండి మొహినుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ డీసీహెచ్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, రాంనివాస్, భవత్ దేవేందర్, సింధు, సుధ, మాధురి తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల బాలల మరియు మహిళా సాధికారత సంస్థ సభ్యులు




కునుకుల సత్యం జిల్లా ఉపాధ్యక్షుడు, శిరీష ఇల్లందు మండల అధ్యక్షురాలు, శ్రావణి, విజయ, లావణ్య, ఎండి హబీబ్ సంయుక్త కార్యదర్శి, నర్సింహారావు కార్యవర్గ సభ్యుడు, మదగాని నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి నాణ్యత పెంపుకు మల్టీ డిపార్ట్‌మెంటల్ టీమ్స్ సమావేశం

ఇల్లందు అర్బన్, మే 19, (ప్రభాతవార్త):

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్, ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో "మల్టీ డిపార్ట్‌మెంటల్ టీమ్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య, ఎస్ ఓ టు జీఎం ప్రత్యేక అధికారి డి. రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, యంత్రాల సమర్థ వినియోగం, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, ప్రమాద రహిత పని విధానం వంటి అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అలాగే సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాల సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణపై వివరించారు. యంత్రాల పని గంటలు పెంచి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ, భద్రతా చర్యలు, అత్యవసర వైద్య సేవలు, పరిశుభ్రత, వైద్య సదుపాయాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఉద్యోగుల నుంచి వచ్చిన



సూచనలు, సలహాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అలాగే కేటీసీ కేంద్రంలో నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశంలో కూడా ఉద్యోగులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించి, వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం.ఐఈడీ. ప్రభాకర్ రావు, డీజీఎం పర్సనల్ అజీర తుకారాం, డీజీఎం.ఈ అండ్ ఎం. నాగరాజు నాయక్, ఏరియా ఆసుపత్రి వైద్యురాలు, డాక్టర్ శారదాదేవి, సీనియర్ ఇంజనీర్ ఈ అండ్ ఎం. సిహెచ్‌పీ దామోదర్, ఏరియా స్టోర్ అధికారి బి. నాగేశ్వరరావు, ఎంవీటీసీ మరియు భద్రతా అధికారి పి. మహేశ్వర్, జూనియర్ అకౌంట్స్ అధికారి జగదీష్, దేవేందర్ నాయక్, సంక్షేమ అధికారి వి. అజయ్, గుర్తింపు సంఘం శాఖ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే. వెంకటేశ్వర్లు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన మొక్కజొన్నలను వెంటనే తరలించాలి

**- ఇల్లందు - గుండాల ప్రధాన రహదారిపై న్యూ డెమొక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో**

గుండాల మే 19 (ప్రభాతవార్త) :

మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్నలను వెంటనే గోదాములకు తరలించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీఅఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో (పిఏసిఎస్) కార్యాలయం వద్ద ఇల్లందు గుండాల ప్రధాన రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదని గుండాల ఇల్లందు ప్రధాన రహదారిపై కూర్చొని ఆందోళన చేపట్టారు . విషయం తెలుసుకున్న తహసిల్దార్ కాశిం, ఎస్సై సైదారాహుఫ్ చేరుకొని పై అధికారులతో మాట్లాడి రేపటి నుండి మొక్కజొన్న ధాన్యాన్ని గోదాములకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, బచ్చల సారయ్యలు




మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మొక్కజొన్నలు కొనుగోలు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు లారీల ద్వారా ట్రాన్స్పోర్ట్ చేసి గోదాములకు తరలించలేదని , సొసైటీ ప్రాంగణంలో ఉన్న మొక్కజొన్నలు వర్షం కు తడిసి మొలకలు ఎత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నధాన్యానికి ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు వేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకున్నప్పటికీ రైతులకు చేసిన మేలు ఏమీ లేదని అన్నారు. అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం మొక్కజొన్న ధాన్యాని గోదాములకు తరలించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీఅఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు గడ్డం లాలయ్య, పర్శక రవి, యాసారపు వెంకన్న, అరెం నరష్, ఈసం కృష్ణ, మానాల ఉపేందర్, పెండకట్ల పెంటన్న, భూక్యా వెంకన్న, పూనెం నరసన్న, పాయం ఎల్లన్న, గోగ్గేల శ్రీను,కల్తీ నరసింహారావు, తాటి రమేష్,అరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు

**- అన్నదాతల అవగాహన కార్యక్రమం**

అశ్వాపురం,(ప్రభాతవార్త,మే 19;

కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం వారు అశ్వాపురం మండలం తురుమల గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రా కోఆర్డినేటర్ డా. టి. భరత్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు పోటీతత్వంతో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోతుందని తెలియపరిచారు. విరివిగా పురుగు మందులు వాడాకుండా వేపనూనె పిచికారీ



మరియు జీగురు అట్టల వాడకం చేపట్టాలని కోరారు. ఎడిఏ తాతారావు మాట్లాడుతూ రైతులు జాగృతులయ్యి విచక్షణతో ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని, రైతులు ప్రతి ఒక్కరు ఇంట్లోనే ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు పండించేకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి చటర్జీ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు ఫార్మర్స్ రిజిస్ట్రీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

గుండాల మే 19 (ప్రభాతవార్త) :



మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా ఎం. శ్రవణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రవణ్ మణుగూరు నుండి గుండాల కు బదిలీ మీద రాగ, గుండాల ఎస్సై గా పని చేసిన ఎస్.కె సైదా రహూఫ్ మణుగూరు బదిలీ మీద వెళ్లారు.

# కోల్ ట్రాన్స్ పోర్ట్‌లో కేసిహెచ్‌పిదే కీలక పాత్ర

**- మణుగూరు ఏరియా మల్టీ డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, (ప్రభాతవార్త, మే 19:



కోల్ ట్రాన్స్ పోర్ట్ లో కేసిహెచ్‌పిదే కీలక పాత్ర అని మణుగూరు ఏరియా మల్టీ డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్టీ డిపార్ట్మెంట్ తనిఖీ బృందం మణుగూరు ఏరియా కేసిహెచ్‌పిను సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గం రామచందర్ ముందుగా కేసిహెచ్‌పిలో ప్రసంగిస్తూ బొగ్గు రవాణాలో కేసిహెచ్‌పి కీలక పాత్ర పోషిస్తుందని, బొగ్గు సరఫరా, రవాణాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా యంత్రాల పనితీరును అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా బొగ్గు రవాణాలో వినియోగదారులకు సంతృప్తి కలిగేలా నాణ్యమైన బొగ్గును అందించేందుకు సేల్ పిక్కింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే నిత్యం బొగ్గు లోడింగ్ ప్రక్రియలో పాల్గొనే కార్మికుడు, సుపర్వైజర్లు ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో రక్షణ పరికరాలు ధరిస్తూ, రక్షణ పరిధిలో పని చేయాలి. అలాగే దుమ్ము, ధూళి వాయు కాలుష్యంతో ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతినకుండా అనునిత్యం కేసిహెచ్‌పి ప్రాంగణంలో, పరిసరాలలో వాటర్ స్ప్రెయింగ్ చేస్తుండాలని సూచించారు. తొలుత మణుగూరు ఏరియా కేసిహెచ్‌పి వార్షిక బొగ్గు రవాణా లక్ష్యం గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాసచారి, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, పీఓ పీకేఓసీ ఎం. శ్రీరమేష్, ఏజిఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం(పర్సనల్) ఎస్. రమేశ్ , డిజిఎం(కేసిహెచ్‌పి) వి.మదన్ నాయక్, ఆర్.ఎస్. గౌడే , డిజిఎం(క్వాలిటీ) నాగ రమేష్, ఓసి 4 మేనేజర్ రమణారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, డిజిఎం(కేసిహెచ్‌పి) వి.మదన్ నాయక్, ఓసి 2 సంక్షేమ అధికారి చంద్రకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట మండలంలో జారె విస్తృత పర్యటన



**దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయుల కమ్యూనిటీ భవనానికి ప్రభుత్వంనూతనంగా మంజూరు చేసిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను అశ్వారావుపేటఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలోని నాగుపల్లి, నాచారం, మొద్దులగూడెం గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పర్యటన సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తిగా కాబడి గృహప్రవేశాలు నిర్వహించిన లబ్ధిదారులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వైస్ సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, పగడాల కృష్ణారావు, అయ్యప్ప, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిస్టు మహానేత సుందరయ్య



**అశ్వారావుపేట రూరల్, మే 19 ప్రభాతవార్త:**

త్యాగం, క్రమశిక్షణ, నిస్వార్థం, ప్రజల పట్ల అంకితభావం అని తన జీవితం ద్వారా చూపించిన మార్క్సిస్టు మహానేత కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య వంటి నాయకులు వ్యక్తిగత జీవితం, రాజకీయ ఆచరణ, ప్రజా నిబద్ధత ఒకటే కావచ్చని నిరూపించారు అని, కుల గుర్తింపులు, ఆడంబరాలు, అధికార హోదాలను దూరంగా ఉంచి సామాన్య ప్రజల జీవితానికే తన రాజకీయాన్ని అంకితం చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచారు అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని సమాజానికి బాధ్యతాయుత జీవన విధానాన్ని సూచించడం, పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పటికీ విలాసాలకు దూరంగా సైకిల్‌పై తిరుగుతూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలవడం ఆయన నిరాడంబరతకు నిదర్శనం. ప్రజా రాజకీయాలు అంటే పదవులు కాదు అని నిరూపించిన ఆధునిక ఆదర్శ కమ్యూనిస్టు సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, మడిపల్లి వెంకటేశ్వరరావు, మురహరి రఘు, వాడపల్లి రమేష్, తాండ్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటికి వెళ్లి వికలాంగుల పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట రూరల్ మే 19 ప్రభాతవార్త :**



వికలాంగుల పెన్షన్ దారుల ఇబ్బందులను గమనించిన మొద్దులగూడెం సర్పంచ్ వారి నివాసానికి వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అభినందనీయమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నడవలేని స్థితిలో ఉన్న వికలాంగుల దరఖాస్తు చేసుకోవడానికి పడే ఇబ్బందులు గమనించి నాయకులు నేరుగా వారి నివాసానికే వెళ్లి వికలాంగ పెన్షన్ కోసం దరఖాస్తులను స్వీకరించారు. సామాజిక కోణంలో ఆలోచించి చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ బేతం రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గణప రాము, భూబత్తుల శివ నాగరాజు, కర్లపూడి బాలు పాల్గొన్నారు.

## విఓఏ లకు కనీస వేతనం రూ. 20 వేలు ఇవ్వాలి



**తల్లాడ, మే 19, ప్రభాతవార్త**

విఓఏ లకు కనీస వేతనం రూ. 20 వేలు ఇవ్వాలని, అర్హులైన విఓఏ లను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర జేఏసి విఓఏల పరిష్కారం కోసం మంగళవారం ఎంపిడిఓ అంబటి శ్రీధర్ రాజుకు అసోసియేషన్ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఎన్నో ఏళ్ళ నుండి విఓఏ లు వెట్టి చాకిరి చేస్తున్నారు తప్ప, ప్రభుత్వం హామి ఇస్తుంది తప్ప కార్యచరణ రూపొందించడం లేదని, విఓఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలుచేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విఓఏ లందరు కలిసి శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. విఓఏ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, 58 జీఓను సవరించాలని సమ్మె నోటీస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట లక్ష్మి, పి. ప్రసన్న, అరుణ ప్రసన్న, కె. పుష్ప, మరియమ్మ, మాధవి, జయలక్ష్మి, డి. సుజాత, బి. భాను శ్రీ, వి. కళావతి, కె. విజయలక్ష్మి, ఎన్. అనసూర్య, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## లైవ్ అథెంటికేషన్ కార్యక్రమం ముమ్మరం



**తల్లాడ, మే 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఫించన్ లబ్దిదారులకు ఫొటో అథెంటికేషన్ పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్దిఖ్ మియా పర్యవేక్షించారు. ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో లైవ్ అథెంటికేషన్ కార్యక్రమం ముమ్మరంగా చేస్తున్నారు. 15 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉదయం నుండే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు.

## కాశీలో కామేపల్లి భక్త బృందం తొమ్మిది రోజులుగా నిత్య హోమాలు

**కామేపల్లి, మే 19 ప్రభాతవార్త :**

కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉత్తరప్రదేశ్ లోని కాశీలో 9 రోజుల పాటు భగవనామ సంకీర్తనలు, హోమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్థానిక భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ తమ భక్త బృందంతో గ్రామం ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని తలంపుతో సప్త మోక్ష పురాలల్లో మహా సంకీర్తనలు వివిధ హోమాలు చేయాలని సంకల్పం చేశారు. దానిలో భాగంగా బృందం సప్త మోక్షపురాలలో మహా సంకీర్తన హోమాలు భక్త మండలికి చెందిన సుమారు 300 మంది సభ్యులు గల బృందం ఈ కార్యక్రమాల్లో భాగస్వా ములయ్యారు. అయోధ్య మధుర మాయ కాశి కంచి అవంతికా పూరి ద్వారా వతి చేయవా సప్త అయితే మోక్షదాయిక అనే ఏడు ఆధ్యాత్మిక నగరాలలో గల పుణ్యక్షేత్రాలలో పది రోజులు భగవాన్ నామ సంకీర్తనలు చేయాలని సంకల్పించారు. ఇ ప్పటికే ఆరు పుణ్యక్షేత్రాలలో పూర్తి చేశారు . చివరగా కాశి క్షేత్రంలో ఈనెల 12వ,తేదీ నుండి 21వ,తేదీ వరకు అఖండ భగవ




## ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

**దమ్మపేట రూరల్ మే 19 ప్రభాతవార్త :**



దమ్మపేట విశ్రాంత ఉద్యోగుల కార్యాలయానికి చుట్టూ ప్రహరీ నిర్మాణం కొరకు మంగళ వారం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో విశ్రాంత ఉద్యోగస్తులు తమ కార్యాలయానికి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారని, ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం వారికి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. విశ్రాంత ఉద్యోగస్తులు 2026 క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యేకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, మండల సేవాదళ్ అధ్యక్షులు గట్ల సర్వేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఆర్.అజయ్ కుమార్, సి.హెచ్. సూర్యనారాయణ, ధారా నాగేశ్వరరావు, రామచంద్రరావు, డి.లక్షమమ్మ, మోషే, రాములు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లికి ఘన నివాళి



**దమ్మపేట రూరల్ మే 19 ప్రభాతవార్త**

:దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి దమ్మపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎండ్రాతి అప్పారావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ,యాండ్రతి అప్పారావు, పిల్లి నాయుడు మాట్లాడుతూ సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, కామ్రేడ్ సుందరయ్య వర్గ పోరాటాలతో పాటు సామాజిక ఉద్యమాలతో ప్రేరణ ఇచ్చిన గొప్ప విప్లవకారుడు ఆదర్శ జీవని, పార్లమెంట్ రియన్ ప్రజలకు సేవ చేశారన్నారు. నిరాడంబర జీవితం గడిపిన పుచ్చలపల్లి 1936లో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి కూలి రేట్లు పెంచడం కోసం ఉద్యమాలు నడిపి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసిన యోధుడని, కులమతాలకతీతంగా ఆయన పేరు చివర రెడ్డి తొలగించుకొని సుందరయ్య గా పేరు మార్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులకు కొప్పుల శ్రీనివాసరావు, మోరంపూడి రామ్మోహన్రావు, రావుల శోభన్ బాబు, కొలికి పోగు శ్రీనివాసరావు, కారం లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



న్నామ సంకీర్తనలు తోపాటు రుద్ర హోమం చండీ హోమం సుందరకాండ హోమము లక్ష్మీగణపతి హోమం,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు వంటి కార్యక్రమాలు అవధానులు బలగం భార్గవ్ శర్మ నేతృత్వం లో నిర్వహిస్తున్నారు. కాశీ పుణ్యక్షేత్రంలో భక్తమండలికి అవకాశాలు లభించడం అదృష్టంగా భావిస్తున్నారు. ఆయా కార్య క్రమాల్లో ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్,దమ్మాలపాటి శివాజీ,శేషారావు, కేశగాని నాగయ్య,బండి శ్రీనివా స్,తుంగతుర్తి సాయి రామకృష్ణ తోపాటు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో సుందరయ్య మార్గాన్ని అనుసరించాలి

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నేత మల్లెంపాటి వీరభద్రరావు**

**సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తాం.**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

వైరా టౌన్ మే 19 (ప్రభాతవార్త)



నేటి రాజకియాల్లో సుందరయ్య మార్గాన్ని అనుసరించాలని, సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నేత మల్లెంపాటి వీరభద్రరావు, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభను స్థానిక బోడేపూడి భవనంలో వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ దక్షి ణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నవాబు పాలనలో సాగిన వెట్టి చాకిరి, భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన మహా నాయకుడు సుందరయ్య అని గుర్తు చేశారు. నేటి రాజకీయ నాయకులు సుందరయ్య అనుసరించిన నిబద్ధత, త్యాగం, ప్రజాసేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి ప్రజల విముక్తి కోసం సుందరయ్య నడిపిన వర్గ పోరాటాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రజా సమస్యలపై సుందరయ్య పోరాట పంథాలోనే ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యంత్రాంగంలో కూడా మతాన్ని చొప్పించే ప్రయత్నం కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న పాలకులపై పోరాటాలే ప్రత్యామ్నాయ మార్గమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, రాచబంటి బత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, మల్లెంపాటి రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, కురుగుంట్ల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, మందడపు రామారావు, మాడపాటి సుజాత, నర్వనేని ఆదిలక్ష్మి ్ర, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, మాడపాటి రామారావు, దేవుళ్ళ కృష్ణ, సామినేని నర్సింహారావు, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## మొక్కజొన్న స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన డీఎం

కారేపల్లి మే 19 ప్రభాతవార్త



సింగరేణి మండలంలోని మొక్కజొన్న స్టాక్ పాయింట్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ శాఖ డీఎం జే.నరేందర్ మంగళవారం తనిఖీ చేశారు. అప్పాయిగూడెం గోదాం, జిన్నింగ్ మిల్ స్టాక్ పాయింట్లను డీఎం పరిశీలించారు. సోమవారం రాత్రి కారేపల్లిలో రైతులు అందోళనకు దిగటంతో విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. కారేపల్లి మండల రైతుల మొక్కజొన్నను స్థానికంగానే దిగుమతి చేయటానికి అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. కలెక్టర్ ఆదేశాలతో మార్కెటింగ్ డీఎం గోదాంలను పరిశీలించారు. ఈసందర్బంగా సొసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ, లు జిన్నింగ్ మిల్లు స్టాక్ పాయింట్‌లో కారేపల్లి మండల రైతులకు అవకాశం కల్పించాలని డీఎంను కోరారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో ఫోన్‌లో డీఎంతో మాట్లాడి స్థానిక రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. డీఎం వెంట సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## సుద్ధ మోసం..మాయాజాలం.

**మాజీ మండల అధ్యక్షుడు నల్ల బోతుల రమేష్.**

ఏన్కూరు,మే 19, ప్రభాతవార్త :



మండలంలో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతుందని.. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటి శుద్ధి కేంద్రాలు( ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల )పై అధికారుల నిఘా కరువైందని..దీంతో వాటర్ ప్లాంట్ ల వారు సరఫరా చేసే సుద్ధ నీరు అన్నట్లు గా ఉందని..వాటర్ ప్లాంట్ల యాజమాన్యాలు భార ప్రమాణాల నిబంధనలు పాటించకుండా మినరల్ వాటర్ పేరు తో మాయాజాలం చేస్తున్నారని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ అన్నారు.ఐఎస్ఐ మార్కు లు లేకుండా మండలంలో నీటి అమ్మకాలు జరుగుతున్నాయని వాటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శేషగిరి రావుకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నల్ల బోతుల రమేష్ మాట్లాడుతూ.. 20 లీటర్ల నీటికి 20 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారని ఆయన అన్నా రు. అనారోగ్యాలకు గురవుతు న్నా రని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్లు పై విచారణ చేయాలని ఆయన కోరారు. బీజేపీ నాయకులు గుగులోతు రాములు,బానోతు సుజాత పాల్గొన్నారు.

## రైల్వే డబ్లింగ్ ఇళ్ల స్థలాలకు గజాల్లో పరిహారం చెల్లించాలి

కారేపల్లి,మే 19 ప్రభాతవార్త

రైల్వే డబ్బింగ్ పనులలో ఇళ్ల స్తలాలు కోల్పుతున్న నిర్వాసితులకు గజాల చొప్పున పరిహారం చెల్లిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు తెలిపారు.మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి ప్రతాప్ కు నిర్వాసితులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగరేణి గ్రామంలో రెండవ వార్డు పరిదిలో రైల్వే డబ్లింగ్ లో భాగంగా ఇళ్ల స్తలాలు కోల్పుతున్నామనీ,ఆ ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6300 ప్రకటించవారన్నారు.ఈ యొక్క భూ సేకరణలో కొందరి ఇల్లు మరికొందరి ఇల్లు మినహా ఆ ఇళ్లకు సంబందించిన స్తలాలు మాత్రమే సేకరించారనీ, గత 70 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు గానే ఉన్నాయనీ,వాటికి గజాల చొప్పున చెల్లిస్తేనే మాకు న్యాయం జరుగుతుందనీ తమకు న్యాయం జరిగేలా చూడాలని సర్పంచ్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బాధితులకు తగు న్యాయం చేకూరేలా చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో శాదిక్ అలీ, తుమ్మలపల్లి కోటేశ్వరరావు,పరిటాల రవి,పాషా తదితరులు ఉన్నారు.

## కాశీలో కామేపల్లి భక్త బృందం

**తొమ్మిది రోజులుగా నిత్య హోమాలు**

**భగవన్నామ సంకీర్తనలు,ప్రవచనాలు**

**పుణ్యక్షేత్రంలో అరుదైన అవకాశం**

కామేపల్లి, మే 19 ప్రభాతవార్త :



కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉత్తరప్రదేశ్ లోని కాశీలో 9 రోజుల పాటు భగవనామ సంకీర్తనలు, హోమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.స్థానిక భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ తమ భక్త బృందంతో గ్రామం ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని తలంపుతో సప్త మోక్ష పురాలల్లో మహా సంకీర్తనలు వివిధ హోమాలు చేయాలని సంకల్పం చేశారు.దానిలో భాగంగా బృందం సప్త మోక్షపురాలలో మహా సంకీర్తన హోమాలు భక్త మండలికి చెందిన సుమారు 300 మంది సభ్యులు గల బృందం ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.అయోధ్య మధుర మాయ కాశి కంచి అవంతికా పూరి ద్వారా వతి చేయవా సప్త అయితే మోక్షదాయిక అనే ఏడు ఆధ్యాత్మిక నగరాలలో గల పు ణ్యక్షేత్రాలలో పది రోజులు భగవాన్ నామ సంకీర్తనలు చేయాలని సంకల్పించారు.ఇ ప్పటికే ఆరు పుణ్యక్షేత్రాలలో పూర్తి చేశారు .చివరగా కాశి క్షేత్రంలో ఈనెల 12వ,తేదీ నుండి 21వ,తేదీ వరకు అఖండ భగవ న్నామ సంకీర్తనలు తోపాటు రుద్ర హోమం చండీ హోమం సుందరకాండ హోమము లక్ష్మీ ్మగణపతి హోమం,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు వంటి కార్యక్రమాలు అవధానులు బలగం భార్గవ్ శర్మ నేతృత్వం లో నిర్వహిస్తున్నారు.కాశీ పుణ్యక్షేత్రంలో భక్తమండలికి అవకాశాలు లభించడం అదృష్టంగా భావిస్తున్నారు.ఆయా కార్య క్రమాల్లో ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్,దమ్మాలపాటి శివాజీ,శేషారావు, కేశగాని నాగయ్య,బండి శ్రీనివా స్,తుంగతుర్తి సాయి రామకృష్ణ తోపాటు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ప్రత్యక్ష ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభం

కారేపల్లి మే 19 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎంపీడీవో సూచనల మేరకు గ్రామపంచాయతీలో ప్రతినెల, అన్ని రకాల పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులను గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి, లైవ్ నెస్, ఫేస్ ఐడెంటిఫికేషన్ ప్రక్రియ సింగరేణి మండల వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైంది. సింగరేణి మండలంలో 6,816 మంది పెన్షన్లు పొందుతున్నారు. వారిలో 2733 వృద్ధాప్య పెన్షన్లు వితంతువులు 2692 దివ్యాంగులు 1068 ఒంటరి మహిళలు 299 ఇతరులు 24 ఉన్నారు. పెన్షన్ దారుల పేస్ రాకపోతే, వాటి వివరాలు, ఎంపీడీవో గ కార్యాలయానికి పంపించనున్నారు .వారి ఆదేశాల ప్రకారం, చేతి వేలితో చేయటం జరుగుతుంది. రెండు రాకపోతే, ఎంపీడీవో ద్వారా జిల్లా అధికారులకు పంపిస్తారు జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం, చేస్తారు. ఆరోగ్యం బాగా లేకుండా ఉన్న వాళ్ళని, మంచం మీద ఉన్న వాళ్ళని, ఇంటింటికి, తిరిగి పంచాయతీ కార్యదర్శి ద్వారా ) చేయటం జరుగుతుంది.తెలంగాణ ప్రభుత్వంగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా కోర్ బ్యాంకింగ్ సేవల కింద పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు ప్రత్యక్ష ధృవీకరణ ప్రక్రియ సింగరేణి మండల వ్యాప్తంగా మంగళవారం ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియ ప్రారంభమైంది .ఈ మేరకపెన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ముఖ గుర్తింపు విధానం,బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా మొబైల్ అనువర్తనం సహాయంతో ప్రత్యక్ష ధృవీకరణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మరణించిన వ్యక్తుల పేర్లపై పెన్షన్ విడుదల కాకుండా నిరోధించడం,అర్హులైన కొత్త లబ్ధిదారులకు పెన్షన్ మంజూరుకు అవకాశం కల్పించడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం. గ్రామాల్లోని పెన్షన్ లబ్ధిదారులు సంబంధిత సిబ్బందికి సహకరించి ప్రత్యక్ష ధృవీకరణ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మండల పరిధిలోని రావోజీ తండా పంచాయతీ కార్యాలయంలో ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ చేపట్టారు.



## మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి..

**- రాజీవ్ నగర్‌లో పరిశీలించిన కమిషనర్, కాంగ్రెస్ నేత...**

**సత్తుపల్లి మే 19 ప్రభాతవార్త:**





సత్తుపల్లి మున్సిపాలిటీలోని రానున్న వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో పాలకవర్గం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. మున్సిపాలిటీలోని ఏడవ వార్డు రాజీవ్ నగర్ లో నెలకొన్న పారిశుధ్య కార్యక్రమాలు డ్రైనేజీ వ్యవస్థపై మున్సిపల్ కమిషనర్ కే నరసింహా, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, షరీఫ్ లు మంగళవారం ఆయా ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీలో చెత్తాచెదారం తో పేరుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి వారు సూచించారు. అదేవిధంగా రాజీవ్ నగర్ లోని పలు వీధుల్లో డ్రైనేజీ, వ్యవస్థ త్రాగునీటి సమస్యపై కమిషనర్ కే నరసింహం, పార్టీ ప్రముఖులు కమల్ పాషా షరీఫ్ లు స్వయంగా పరిశీలించి ప్రజలకు రానున్న వర్షాకాలం సీజన్లో ఇబ్బందులు కలక్కుండా ప్రత్యేక చర్యలు చ చేపడుతున్నట్టు వారు తెలిపారు.




## సత్తుపల్లి రానున్న మంత్రి పొంగులేటి..

**- 21న అధికారులతో సమీక్ష సమావేశం...**

**సత్తుపల్లి మే 19 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంసిద్ధారం రోడ్ లోని ఎమ్మార్ గార్డెన్ లో గురువారం జరిగే రెవిన్యూ, హోసింగ్ ,ఫారెస్ట్ శాఖల సదస్సు రివ్యూ మీటింగ్ సమావేశానికిముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు వర్గాలు మంగళవారంతెలిపాయి. ఈ సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికిసత్తుపల్లి మండలం, వేంసూరు మండలం పెనుబల్లి మండలాలకు చెందిన ప్రజలు సమస్యలు వున్న ప్రతి ఒక్కరూ కూడా వారి సమస్యలు పరిష్కారం కోసం గురువారం ఉదయం 7:30 గంటల కల్ల ఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరు కోవాలని ఎమ్మెల్యే క్యాంపు వర్గాలు తెలిపాయి. ఆ తరువాత అక్కడ వున్న కౌంటర్ వద్ద మీ వివరాలు, మీ సమస్య చెప్పిన తరువాత వారికీ సీరియల్ నెంబర్ టోకెన్ ఇవ్వనున్నారు. అనంతరం మీటింగ్ మొదలు పెట్టిన తరువాత సంబంధిత ప్రభుత్వ అధికారులు మీ టోకెన్ నెంబర్ ద్వారా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, ఖమ్మం జిల్లా కలెక్టర్ వద్ద కు నేరుగా ఆ వ్యక్తి ని పంపించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని క్యాంపు వర్గాలు తెలిపాయి. అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈసమావేశానికినియోజకవర్గంలోని పై మండలాలకు చెందినవారు సకాలంలో హాజరై వారి సమస్యలు పరిష్కరించుకోవాలని క్యాంపు కార్యాలయం తెలిపింది.

## పెనుబల్లిలో ఘనంగా సుందరయ్య వర్ధంతి

**పెనుబల్లి, మే 19, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండల కేంద్రంలోని వి.ఎం. బంజర్ లో మంగళవారం అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 42 రెండో వర్ధంతి ఘనంగా జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం సుందరయ్య తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు సండే సత్యం, మిట్టపల్లి నాగమణి, నల్లమల ప్రతాప్, గుడిమెట్ల బాబు, సిఐటియు నాయకులు మిద్దె స్వామి, మేకల బాజీ పాల్గొన్నారు.

## రేవంత్ పోవాలి..కేసీఆర్ రావాలి..

**- ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారు..**

**- మాజీ మంత్రి పువ్వాడ...**

**- ఖమ్మం 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు..**

**- పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పువ్వాడ..**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 19;**



ఖమ్మం 44వ డివిజన్ పార్టీ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మోసం చేసి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారని,రేవంత్ రెడ్డి పోవాలి కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.ఖమ్మం నగరం లో ని 44 వ డివిజన్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అజయ్ సమక్షం లో బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకోవడం కాదు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఆనాడు బీఆర్ఎస్ చేసిన ఖమ్మం అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు మేము చేశామని మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అన్నట్టు ముద్దుపెట్టుకున్నారని అన్నారు.బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు ఫ్లెక్సీలు, బ్యానర్ల వేసుకొని ప్రచారం చేస్తున్నారు.. అన్నీ మతాలకు వర్గాలకు మంచి చేసిన పార్టీ మా బీఆర్ఎస్ అని అన్నారు.చెడు తర్వాత మంచి, చీకటి తర్వాత వెలుగు వస్తుంది.. తప్పకుండా మళ్లీ వస్తాం అన్నారు.కష్టపడి జీవనం సాగించే పేదలు నాతో కలిసి నడిచారు44వ డివిజన్ లో పువ్వాడ తో ఉన్న పేదలను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేశారు కానీ గుండె ధైర్యంతో పువ్వాడ వెంటే నిలబడ్డారు అని అన్నారు.దొంగ హామీలతో అధికారంలోకి వచ్చారు.. ఓట్లు వేసిన పేదల మీదనే మార్కెట్ లో ఇబ్బందులు పెట్టారుమార్పు అన్నారు కానీ ప్రజలు బతుకులు ఏం మారలేదు కాక ఉన్న కరెంట్ పోతుంది, అపరిశుభ్రంగా నగరం తయారయింది అని అన్నారు.పదవులు చూసుకుని మురిసిపోవడం, తప్పా ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు అన్నారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఊరూవాడా తిరిగి పార్టీ కోసం పనిచేస్తా.. ప్రజల్లో చైతన్యం తీసుకోస్తాం అన్నారు వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చి కబ్జాదారులకు అప్పగిద్దామని కాంగ్రెస్ నేతలు అనుకుంటే మేము ప్రతిఘటించి పేదలకు అండగా నిలిచాం కేబుల్ బ్రిడ్జి మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ నేతలు కేబుల్ బ్రిడ్జి తీగలు పట్టుకుని వేలాడినా ఎవరు మంజూరు చేశారో ప్రజలకు తెలుసని దుయ్యబట్టారు..కార్యక్రమంలో మెహమూద్, మొయిన్, జానీ, సాయి, అజాస్, సోహైల్,జావీద్ తదితరులు పార్టీలో చేరారు.నాయకులు శిరిది కృష్ణ, పగడాల నాగరాజు,తాజుద్దీన్,మక్బుల్,బచ్చు విజయ్ కుమార్,బత్తుల మురళీ,శీలంశెట్టి వీరభద్రం,బుర్రి వెంకటేశ్వర్లు,బుర్రి వినయ్,బుడిగం శ్రీను,ఎ ాలడుగు పాపారావు,గొల్లపుడి రాంప్రసాద్, మాటేటి కిరణ్, మోరంపూడి సాయి, షకీనా,ఖదీర్,మోహన్ రావు, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## దామాల దయాకర్‌కు భారత కమ్యూనిస్టు పార్టీకి సంబంధం లేదు

**- సిపిఐ నేత శింగు నరసింహారావు**

**కల్లూరు, మే 19, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ కల్లూరు మండల కార్యదర్శిగా ఉన్న దామాల దయాకర్ ను పార్టీ ప్రజాసంఘాల బాధ్యతల నుండి తొలగిస్తూ జిల్లా పార్టీ నిర్ణయం తీసుకుందని జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహా రావు తెలిపారు. మంగళవారం కల్లూరులో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, సిపిఐ మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి వెంకటనారాయణ కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ పార్టీ పద్ధతులకు విరుద్ధంగా నిర్మాణరాహిత్యంగా ప్రవర్తించుతున్న కల్లూరు మండలం కార్యదర్శిగా ఉన్న దామాల దయాకర్ ను పార్టీ ప్రజా సంఘాల బాధ్యతల నుండి తొలగిస్తూ పార్టీ జిల్లా కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నదని భారత కమ్యూనిస్టు పార్టీకి దయాకర్ తో సంబంధం లేదని తెలిపారు. కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

## మల్లెలమడుగులో పర్యటించిన సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 19;**



గ్రామ పంచాయతీ కార్యాలయం నకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు గ్రామపంచాయతీ సిబ్బంది సకాలంలో స్పందించి వారికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.మంగళవారం నాడు అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన ఫైల్స్ మరియు రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని, కార్యాలయానికి వివిధ సమస్యల గురించి ప్రజలు గ్రామ సర్పంచికే తమ సమస్యలు ఏకరువు పెడతారని,సర్పంచులు మరియు సిబ్బంది వారికి సంబంధించిన సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వివిధ సమస్యల గురించి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి వారికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సిబ్బంది మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ముఖ్యంగా భూమికి సంబంధించిన సమస్యలు, రెవెన్యూ పట్టాల సిఫార్సు కొరకు గిరిజన రైతులకు సంబంధించిన ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.ప్రజలు వారికి సంబంధించిన సమస్యలను లిఖితపూర్వకంగా అర్థమయ్యేలా రాసి సమస్యలను పరిష్కరించుకోవాలని, మీకు చేయవలసిన పనుల పట్ల సిబ్బంది ఎవరైనా నిరక్ష ్య వైఖరి కనబరిస్తే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు,ఉప సర్పంచ్ గాడిద మహేష్,వార్డు సభ్యులు దండి రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోళ్లు

**గోదాములకు 2,19,729.5 క్వింటాళ్ల మొక్కజొన్న తరలింపు**

**రవాణా కోసం 458 లారీలు, 131 ట్రాక్టర్లు జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, హమాలీ, రవాణా తదితర ఏర్పాట్లు సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్యాక్స్ కొనుగోలు కేంద్రాల



ద్వారా ఇప్పటివరకు మొత్తం 3,76,288 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. అందులో 2,19,729.5 క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో 1,56,558.5 క్వింటాళ్ల మొక్క జొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు. మంగళవారం ఒక్క రోజులోనే 10,091.5 క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించినట్లు తెలిపారు. రవాణా కోసం 458 లారీలు, 131 ట్రాక్టర్లు వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. అదనంగా మరో 1,50,000 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. యెల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, జూలూరుపాడు, గుండాల, అల్లపల్లి మండలాల్లో కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్నను త్వరిత గతిన గోదాములకు తరలిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రైతుల ఖాతాల్లో చెల్లింపులు వేగంగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆ ప్రకటనలో తెలిపారు.



## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్

కొత్తగూడెం క్రైమ్, మే 19 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆర్మడ్ రిజర్వ్ అధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బందికి వారం రోజుల పాటు యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖలో వినియోగించే అన్ని రకాల ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారు. జిల్లాలోని మొత్తం 1469 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఫైరింగ్ ప్రాక్టీస్ నకు హాజరు కానున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఏడాది పోలీస్ శాఖలో వినియోగించే ఆయుధాలతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురంలో ఉన్న పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు ప్రాక్టీస్ చేయడం జరుగుతుంది. విడతల వారీగా జిల్లాలోని పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొననున్నారు.



## జగన్నాథపురంలో ఘనంగా 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

ములకలపల్లి, మే 19 ప్రభాతవార్త



ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మంగళవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణ తేజ, శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు కేవలం పంట పండించే వ్యవసాయదారుడిగానే కాకుండా, వ్యాపార వాటాదారుడిగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు తాము పండించిన పంటలను ప్రాసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చుకోవాలని సూచించారు. రైతు సహకార సంఘాల ద్వారా విక్రయాలు చేపడితే మార్కెట్‌లో మంచి ధరలు లభిస్తాయని తెలిపారు. అదేవిధంగా భూసారాన్ని పరిరక్షించుకుంటూ సేంద్రీయ ధృవీకరణ పొందడం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి వినియోగంతో పండే ఉద్యాన పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి పి. రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి



**హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి**

**జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా జర్నలిస్టులకు తీరని అన్యాయం**

**రాష్ట్ర క్యాబినెట్‌లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి**

**టియుడబ్ల్యూజే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన**

ఖమ్మం మే 19 ప్రభాతవార్త

జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని, కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలి స్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిం చడంలో ద్వంద వైఖరి అవలం బించడం బాధా కరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రా నిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె.అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాల రావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయ కులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్, నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు

**సింగరేణి ఆధ్వర్యంలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ద్వారా శిక్షణ**

**ఉద్యోగాలు పొందిన వారికీ నియామక పత్రాలు అందజేసిన జీఎం**

రుద్రంపూర్, మే 19 ప్రభాతవార్త



వృత్తి విద్యా కోర్సులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతో దోహదపడుతున్నాయని, శిక్షణ కొరకు నమోదు చేసుకున్న అభ్యర్థులను సింగరేణి సంస్థ తమ స్వంత ఖర్చులతో శిక్షణ కేంద్రాలకు పంపించడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం. శాలేం రాజు అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ ద్వారా నిర్వహించిన వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ పొంది అనంతరం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని సింధూరి మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ సంస్థలో నెలకు రూ.28 వేల జీతంతో ఉద్యోగాలు పొందిన టి. వంశీకృష్ణ, బి. కార్తీక్ అనే యువకులకు జీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ...జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో డ్రైవాల్ !! ఫాల్స్ సీలింగ్, వెల్డింగ్ !! ఫ్యాబ్రికేషన్, ఆటోమొబైల్ !! టూ వీలర్, హోటల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్, ఆర్‌ఏసీ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం, స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కూడా అందించబడిందని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనలో సహకారం అందించబడినట్లు పేర్కొన్నారు. జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ద్వారా శిక్షణ పొందిన పలువురు యువత ఇప్పటికే ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉపాధి ప్రధాన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి యువతకు తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన యువకులు తమకు శిక్షణతో పాటు అన్ని విధాల సహకారం అందించిన సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం. శాలేం రాజు, ఎస్.ఓ టు జి.ఎం కోటి రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, వీటీసీ మేనేజర్ లక్ష్మణ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.